www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 28 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

అందరికీ అందేనా?

- సిసిఆర్ కార్డుల జారీలో అధికారులు నిర్లక్ష్యం
- ఇప్పటి వరకూ ఇచ్చింది 52 వేలే
- జిల్లాలో 1.70 లక్షల మంది కౌలు రైతులు
- సాగు హక్కు పత్రాలు లేక పథకాలకు దూరం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

యు.కొత్తపల్లి మండలం పొన్నాడకు చెందిన పెనుమల్లు తాతబ్బాయి నాలుగేళ్లుగా 5 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. భూ యజమాని సాగు హక్కు పత్రంలో సంతకం పెట్టకపోవడంతో ప్రతి సంవత్సరం బస్తాపై రూ.200 తగ్గించి దళారులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తుంది. ఇదే మండలం నాగులాపల్లికి చెందిన తమినిశెట్టి అప్పన్న రెడ్డి 7 ఎకరాలు సాగు చేస్తుండగా గతేడాది వర్షాలకు పంట నష్టపోయాడు. సిసిఆర్ కార్డు లేకపోవడంతో పరిహారం సొమ్ము అందలేదు. పెట్టుబడి సొమ్ములు కూడా చేతికిందకపోవడంతో అప్పులపాలయ్యాడు. ఇలా అనేకమంది కౌలు రైతులకు గుర్తింపు కార్డు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలతో పాటు పంట నష్టపరిహారాలను కోల్పోతున్నారు. పంట రుణాలను, పంటల బీమాలను అందుకోలేకపోతున్నారు.

కాకినాడ జిల్లాలో 2.20 లక్షల మంది రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో 1.70 లక్షల మంది కౌలు రైతులే వాస్తవ సాగుదారులుగా ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో కౌలు రైతులు ఉన్నారని అధికారులే గుర్తించినా సిసిఆర్ కార్డుల జారీలో మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సమావేశంలో పలువురు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులే కౌలు రైతులకు అన్నిచోట్ల అన్యాయం జరుగుతుందని గళం వినిపించారు. సిసిఆర్ కార్డులు పూర్తిస్థాయిలో జారీ చేయకపోవడంతో ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. నిబంధనలను సడలించి అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా జెసి ఇలాక్కియా కలుగజేసుకుని మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది కౌలు రైతులు ఉన్నారో గుర్తించి సుమారు లక్ష వరకూ సిసిఆర్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.



52 వేల మందికే జారీ

లక్ష మంది కౌలుదారులకు కార్డులు అందిస్తామని జెసి హామీ ఇచ్చినా వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం 54 వేల కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆ మేరకు ఇప్పటి వరకు 52 వేల మందికి జారీ చేశామని తెలిపారు. ఇందులో అత్యధికంగా సామర్లకోట మండలంలో 4,656 మందికి, కాజులూరులో 4,549, పిఠాపురంలో 4,434, పెదపూడిలో 4,371, జగ్గంపేట మండలంలో 3,608 మందికి సిసిఆర్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.

వాస్తవానికి ప్రతి మండలంలో వేలల్లో కౌలు రైతులే సాగు చేస్తున్నారు. వారికి పంట నష్టపరిహారాలు గాని, ఇతర ప్రభుత్వ సహాయాలు గాని అందడం లేదు. ప్రకృతి 2లో..

సిసిఆర్ కార్డుల జారీలో అన్యాయం తగదు

జిల్లాలో సుమారు 1.70 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని అధికారులకు కూడా తెలుసు. కానీ వారికి సిసిఆర్ కార్డులు జారీ చేయడంలో, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అన్యాయం చేస్తున్నారు. దీనివల్ల పెద్ద ఎత్తున కౌలు రైతులు ప్రభుత్వ పథకాలను కోల్పోతున్నారు. కనీసం పంటలను మద్దతు ధరకు అమ్ముకోవడానికి కూడా వీలు లేకుండా పోతుంది. వెంటనే అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలి.

- వి.రాజబాబు, జిల్లా కార్యదర్శి, ఎపి కౌలు రైతుల సంఘం

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి

సిపిఐ, సిపిఎం, ఆప్ నాయకుల ఉమ్మడి సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఇండియా వేదికలో ఉన్న సిపిఐ, సిపిఎం, ఆప్ నాయకుల ఉమ్మడి సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశం శనివారం సామ్రాట్ హోటల్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి సత్తిబాబు అధ్యక్షతన ఇండియా వేదిక సమావేశం జరిగింది. పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు బాబి కూటమి నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించారు సిపిఎం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, ఆప్ జిల్లా అధ్యక్షులు నల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ విద్వేష రాజకీయాలను, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి వ్యతిరేక పాలనను ఓడించాలన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన కూటమిని కూడా ఓడించాలని ప్రజలకి ఈ సమావేశం పిలుపునిచ్చింది.

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి జంగా గౌతమ్ మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డికి బలహీన వర్గాల నాయకులు అంటే లెక్కలేదన్నారు. దళితులు, గిరిజనులు, బిసిలు ఆత్మగౌరవం కోల్పోయి బతకాలని జగన్ భావిస్తున్నారన్నారు. జగన్ పాలనలో దళితుల 27 పథకాలను నిలిపే శారన్నారు. ఎంఎల్‌ఎల బదిలీలు, సీట్లు నిరాకరించడంలో ఎక్కువ మంది బలహీన వర్గాలే ఉన్నారన్నారు. ఇది వివక్షేనని చెప్పారు. ఒక దళిత మంత్రి, ఒక బిసి ఎంఎల్‌ఎల ఇళ్లు తగలబడితే కనీసం పరామర్శ కూడా చేయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనిగౌతమ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 9 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారు. ఎంఎల్‌ఎ అభ్యర్థులు రౌతు ఈశ్వరరావు, పాలెపు ధర్మారావు, సరెల్ల ప్రసన్న కుమార్, అయితాబత్తుల సుభాషిణి, కోట శ్రీనివాసరావు పాల్గొని ఇండియా కూటమి సహాయాన్ని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సిపిఐ, సిపిఎం, ఆప్ ముఖ్యనాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ ఆరిఫ్, మాచవరం శివన్నారాయణ, వడ్డీ నాగేశ్వరరావు, కుడిపూడి శ్రీనివాసరావు, ఒంటెద్దు బాబి, దామిశెట్టి జయ, షకీలా, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అక్రమార్కుల అంతు తేలుస్తా...

బహిరంగ సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, కాకినాడ రూరల్, సామర్లకోట

జిల్లాలో ఎంఎల్‌ఎలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అక్రమాలకు అంతేలేకుండా పోయిందని, వారి అంతు తేలుస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం రాత్రి ఆయన కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెం, పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పట్టణంలో జరిగిన వారాహి విజయ భేరి సభల్లో ప్రసంగించారు. కురసాల కన్నబాబు భూదందాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ లే -అవుట్ వేసినా కన్నబాబుకు భారీగా ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కుటుంబాల మధ్య గొడవలు పెట్టి సెటిల్‌మెంట్ పేరుతో భూములు కబ్జా చేస్తున్నారన్నారు. కన్నబాబు వేధింపుల కారణంగా ఓ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ప్రజారాజ్యంలో తనకు తెలిసిన కన్నబాబు ఇంత దారుణంగా తయారయ్యాడా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చిరంజీవి పడేసిన భిక్షను తీసుకుని ఎదిగిన కన్నబాబు అదే చిరంజీవిని జగన్ అవమానిస్తే కనీసం స్పందించలేదన్నారు. దళిత యువకుడిని హత్య చేసిన ఎంఎల్‌సి అనంతబాబును వైసిపి కాకినాడ పార్లమెంటు అభ్యర్థి సునీల్ వెంటబెట్టుకుని తిరుగుతున్నారన్నారు. కాకినాడ సిటీతో సహా రూరల్ నియోజకవర్గంలోనూ గంజాయి అమ్మకాలు యథేచ్ఛగా పెరిగిపోయాయన్నారు. యువత మేలుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. అన్ని వర్గాల సమస్యలూ తమ దృష్టిలో ఉన్నాయన్నారు. 40 నుంచి 50 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉన్నా వైసిపిని గద్దె దించాలనే లక్ష్యంతో కొన్ని స్థానాలను త్యాగం చేశామన్నారు. సహజ వనరులను దోచుకుంటున్న వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. జగన్ పాలన అంతా స్కామ్‌లుగానే నడిచిందన్నారు. మత్స్యకారుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పన కరువైందన్నారు. వైసిపి పాలనలో అభివద్ధి శూన్యంగా మారిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ వైసిపి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సభలో జనసేన కాకినాడ పార్లమెంటు అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి, పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌తో పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్

నిఘా వ్యవస్థ ప్రత్యేక దృష్టి పెట్టాలి

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

కాకతీయ కళ్యాణమండపం సెంటర్ వద్ద చాగల్లు మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణతో మరియు చాగల్లు గ్రామపంచాయతీ సహకరాంతో చలివేంద్రం ఏర్పాటుచేశారు. 26వరోజు శనివారం మజ్జిగ దాతలు కుమారి గ్రంధి లక్ష్మీ వీర వెంకట అన్నపూర్ణ పుట్టినరోజు సందర్భముగా తల్లితండ్రులు గ్రంధి వాసు మజ్జిగ పంపిణీ చేశారు. చాగల్లు మండలం మానవత స్వచ్ఛందసేవా సంస్థ సభ్యులు కొట్టూరు శ్రీనివాస్ జుజ్జువరపు వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాబోవు మే నెల వరకు కూడా చలివేంద్రాల వద్ద మజ్జిగ దాతలు ముందుకు రావాలని కోరారు.

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కు హాజరైన విద్యార్థులు

ప్రశాంతంగా పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పాలిటెక్నిక్ ఎంట్ర న్స్ పరీక్షలు శనివారం ప్రశాం తంగా జరిగాయని రామచం ద్రపురం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సముద్రాల రామారావు తెలిపారు రామచంద్రపురం కోఆర్డినేటర్ సెంటర్లో మొత్తం 1735 మంది విద్యార్థులు పరీక్ష ఎంట్రన్స్ కు దరఖాస్తు చేసుకున్నారు. పట్నంలోని మున్సిపల్ హైస్కూల్లో 240 మంది, శ్రీమతి ఇందిరాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో 240 మంది, ఎస్‌కెపిజిఎన్. హైస్కూల్లో 240 మంది, ఎస్ఆర్‌జి మున్సిపల్ హైస్కూల్లో 240 మంది, ఎస్‌కెపిజిఎం.జూనియర్ కాలేజీలో 240 మంది, విఎస్ఎం కళాశాల్లో 534 మంది, మొత్తం విద్యార్థులు 1735 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1619 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు.

30న 'కపిలేశ్వరపురం' మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కొండలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జెడ్‌పిటిసి సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, డివిజనల్ , మండల స్థాయి, అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో తప్పకహాజరు కావాలని కోరారు.

బాలబాలాజీ స్వామి ఆదాయం రూ.2.59లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామి దేవస్థానానికి శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.2,14,260 మరియు నిత్యాన్నదానట్రస్ట్‌కు రూ.45,511 మొత్తం రూ.2,59,771 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. స్వామి వారిని 3,485మంది దర్శించుకోగా 2619మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు.

విద్యార్థిని హర్షితకు అభినందన

ప్రజాశక్తి -మామిడికుదురు

టెన్త్ పరీక్షల్లో మొగలికుదురు హైస్కూల్లో చదివిన బొంతు హర్షిత (590 /600) మార్కులతో మండలంలో మొదటి స్థానంలో మరియు జిల్లాలో ఐదవ స్థానంలోనిలిచింది. ఈ సందర్భంగా మండల ఎస్ టి యు శాఖ హర్షితని కలిసి శనివారం అభినందనలు తెలియజేశారు మండల శాఖ అధ్యక్షులు కారుపల్లి కళ్యాణ్ బాబు ఈ విజయానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిఎస్.చక్రవర్తి, పాఠశాల సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి కొమ్ముల వీర రాఘవ రావు, రాష్ట్ర కౌన్సిలర్ మట్టా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకుల బాల సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా ఎన్నికల యంత్రాంగం విధి నిర్వహణలో మరింత కచ్చితత్వం, నిబద్ధత కలిగి ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే వాటిపై నిఘా పెట్టాలని రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజక వర్గ సాధారణ పరిశీలకులు కె. బాలసుబ్రమణ్యమ్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉదయం ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులతో విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ లో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రణాళిక వివిధ బృందాలు నిర్వహిస్తున్న విధులు పై సమగ్ర సమాచారం అందజేశారు. జిల్లాలో 7 నియోజక వర్గాల పరిధిలో 1577 పోలింగ్ కేంద్రాల, 1623149 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. వాటిలో 19,754 వికలాంగ ఓటర్లు, 8,294 మంది 85 ప్లస్ ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలో 1577 పిఎస్‌ల్లో మౌలిక సదుపాయాలు అందు బాటులో ఉండేలా ఆర్ఒ, ఎఆర్ఒలు తనిఖీలు చేశారన్నారు. జిల్లాలో 21 మోడల్, రెండు యూత్, ఏడు మహిళా, రెండ వికలాంగ ఓటర్లు కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 23 ఎమ్ సి సి బృందాలను నియమించామన్నారు. సి విజిల్ యాప్ 600 కాల్స్ వచ్చాయని 457 పరిష్కరించామని, 128 కేవలం సమాచార సంబంధ మైనవన్నారు. సువిధా ద్వారా 968 అనుమతుల్లో 820 జారీ చేయగా 116 తిరస్కరించామన్నారు 32 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారులు, ఆయా విభాగాల నోడల్ అధికారులు సమగ్ర సమాచారాన్ని అందచేశారు.

అనంతరం సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. బాలసుబ్రహ్మణ్యమ్ మాట్లాడుతూ, ఎన్నికలను పారదర్శకంగా, ఎటువంటి హింసాత్మక ఘటనలకు తావు లేకుండా చూడాలన్నారు. ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల కి వచ్చేలా స్వీప్ కార్యకలాపాలను చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున ఆరు గంటలకు లైన్‌లో నిలబడిన చివరి వ్యక్తి నుంచి స్లిప్ ఇచ్చి, వారందరూ ఓటు హక్కు వినియోగించడం కోసం ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఓటర్ స్లిప్స్ జారీ బిఎల్ఒలు వ్యక్తిగతంగా ఓటర్లకు అందచేయాలన్నారు. ఆర్ఒలు, బిఎల్ఒల పనితీరును పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న కార్యకలాపాలు ముందస్తుగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందచెయ్యాలన్నారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయిన దృష్ట్యా, ఏప్రిల్ 30 న పోటీలో నిలిచే అభ్యర్థులతో సమావేశం నిర్వహించాలన్నారు.

మరో ఎన్నికల సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోఛ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి చేయదగిన, చేయకూడని వాటిపై అవగాహన కల్పించడం కీలకం అన్నారు. ఆమేరకు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కరపత్రాలు ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఓటర్ల స్లిప్‌లో కచ్చితంగా ఎపిక్ సంఖ్య మాత్రమే రాయాలని తెలిపారు. ఉచితాలి, నగదు పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే వాటిపై దృష్టి సారించాలన్నారు.

పోలీసు పరిశీలకులు బలరామ్ మీనా మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్ వద్ద, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతకట్టుదిట్టం చేయాలన్నారు. 24X7 సిసి కెమెరాలు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడడం, బ్యాక్ అప్ వ్యవస్థ ను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుగుణంగా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగు శాతం పై పట్టణ ప్రాంతాల్లో

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు బాల సుబ్రహ్మణ్యమ్

అవగాహన కల్పించడం, చైతన్యం తీసుకుని రావాలని తెలిపారు. భద్రత పరంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో గ్రాఫి నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు మాధవీలత తెలియ చేశారు. వ్యయ పరిశీలకులు రోహిత్ నగర్, జై అరవింద్, నితిన్ కురియన్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అభ్యర్థులు చేసే ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు ఆడిటింగ్ బృందానికి అందజేయాలన్నారు. పత్రికల్లో, టివిల్లో, వివిధ సామాజిక మాధ్యమాల్లో వొచ్చే ప్రచారం ఖర్చులను, సువిధ అనుమతుల ఖర్చులను అందచేయాలన్నారు. ఆ ఖర్చులను అభ్యర్థుల ఖాతా లో చూపి, నోటీసు జారీ చేయాలన్నారు. ఎస్‌పి పి. జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో 16 సమీకత శాఖల ద్వారా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ఎనిమిది సమీకత చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, తదుపరి మరో ఎనిమిది చెక్ పోస్టలని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, రవాణా, అటవీ, సెబ్, ఎక్సైజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో సమ్మిళితం చేసి ఏకీకృత శాఖల ఉద్యోగులు నియమించి నట్లు తెలిపారు. తనిఖీలు, సీజ్ చేసే విధానం వీడియో రికార్డింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రోహిత్ నగర్, జై అరవింద్, నితిన్ కురియన్ జై అరవింద్ , రిటర్నింగ్ అధికారులు, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

బాలిక వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తంటికొండ గ్రామానికి చెందిన కేశన శెట్టి వీరబాబు కుమార్తె శ్రావణి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలై కోమాలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న తంటికొండ టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ కోమాలో ఉన్న శ్రావణి వైద్యం కోసం రూ.15 వేలు ఆర్థిక సహాయం పాప తల్లిదండ్రులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణి వైద్యం కోసం దాతలు ముందుకు వచ్చి సహాయం అందించవలసినదిగా తంటికొండ టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ కోరారు.

సాయం అందజేస్తున్న సీతారామకృష్ణ

ఓటర్ల తుది జాబితా వెల్లడి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో మొత్తం 16,23,149 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 7,92,317, స్త్రీలు 8,30,735, థర్డ్ జెండర్ 97 మంది ఉన్నారు. అనపర్తి నియోజకవర్గంలో 2,26,053 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,10,515, స్త్రీలు 1,15,535, థర్డ్ జెండర్ మగ్గురికి ఓట్లు ఉన్నాయి. రాజానగరం నియోజకవర్గంలో 2,16,491 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,06,879, స్త్రీలు 1,09,606, థర్డ్ జెండర్ ఆరుగురు ఉన్నారు. రాజహేంద్రవరం అర్బన్‌లో 2,67,484 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,28,739, స్త్రీలు 1,38,695, థర్డ్ జెండర్ 50 మంది ఉన్నారు. రాజమహేంద్రవరం రూరల్‌లో 2,72,826 మంది ఓటరుల ఉన్నారు. వారిలో పురుషులు 1,33,241 , స్త్రీలు 1,39,561, థర్డ్ జెండర్ 24 మంది ఉన్నారు. కొవ్వూరులో 1,84,136 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 89,743, స్త్రీలు 94,388 , థర్డ్ జెండర్ ఐదుగురు ఉన్నారు. నిడదవోలులో 2,13,396 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 1,04,235 , స్త్రీలు 1,09,157, థర్డ్ జెండర్ నలుగురు ఉన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో మొత్తం 2,42,763 మంది ఓటరుల ఉన్నారు. (ఎస్సి) ... పురుషులు 1,18,965 , స్త్రీలు 1,23,793 , థర్డ్ జెండర్ 5 , మొత్తం 2,42,763

గణితంలో గమ్మత్తులు

ప్రజాశక్తి - కాకినాడ

పాఠశాల విద్యాశాఖ విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ చార్టీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వేసవినోదం రెండో రోజు కార్యక్రమం 'గణితంలో గమ్మత్తులు' అనే విషయంపై నిర్వహించారు. ప్రముఖ గణితావధాని, గణిత ఉపాధ్యాయుడు పి.రవిశంకర్ పిల్లల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని గణిత ఆటలు, పాటలు, ఫజిల్స్, సులభగణిత విధానాల బోధనతో పోగొట్టారు. నూతన పాఠ్య పుస్తకాల గణిత సిలబస్ ఆధారంగా 10వ తరగతి విద్యార్థులకు గణిత భావాలను సమస్య సాధనను గణిత సూత్రాలు నిర్మాణాలను ఎలా సులభంగా నేర్చుకోవాలో వివరించారు. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పప్పెట్రీపై పిల్లి గోవిందరాజులు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు వివిధ జంతువుల పప్పెట్లలను తయారు చేయించారు. పప్పెట్లలతో బోధన చేయు విధానం వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకం ఆధారంగా ప్రణాళికను, విషయములను, సులభంగా పటాలు గీయటాన్ని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు విఎస్‌వి.రమణమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్ సుబ్రహ్మణ్యం వేసవివినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న గణితావధాని పి.రవిశంకర్

అందరికీ అందేనా?

(మొదటి పేజీ తరువాయి)

వైపరీత్యాలు వచ్చినప్పుడు పెద్ద ఎత్తున కౌలు రైతులే పంటలను నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సిసిఆర్ కార్డు లేకపోవడంతో భారీగా నష్టాన్ని చవి చూడాల్సి వస్తుంది. ప్రభుత్వం నిబంధనల వలన భూ యజమాని సంతకం తప్పనిసరి చేయడంతో వేలమంది కౌలు రైతులు అన్యాయానికి గురవుతున్నారు. వచ్చే వారం నుంచి జిల్లాలో ఈ-పంట నమోదు ప్రక్రియను జిల్లాలో చేపట్టేందుకు వ్యవసాయ శాఖ సిద్ధమవుతోంది. అయితే వివిధ ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ-పంట నమోదు కూడా తప్పనిసరి చేశారు. ఈ-పంట నమోదు చేయించుకోవాలంటే కౌలు రైతులకు తప్పనిసరిగా సిసిఆర్ కార్డు ఉండాలనే నిబంధన ఉంది. దీంతో అనేకమంది ఈ పంటలో కూడా నమోదయ్యే అవకాశం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి నిబంధనలను సడలించి వాస్తవ సాగుదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

క్రైం వార్తలు

కారును తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

విస్తృతంగా ఎస్ఇబి దాడులు

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌పి ఎస్.శ్రీధర్, ఎస్ఇబి ఎఎస్‌పి ఎస్.ఖాదర్‌బాషా ఆదేశాల మేరకు జిల్లా అంతటా అక్రమ మద్యం, అక్రమ నగదు, మత్తు పదార్థాలు పేకాట శిబిరాలపై విస్తత దాడులు చేపట్టారు. తొమ్మిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 136 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్‌ను, 24.48 లీటర్ల ఐఎంఎల్‌ను స్వాదీనపరచుకుని కేసులు నమోదు చేశారు. 2024-సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన జొన్నాడ, గోపాలపురం, బొబ్బర్లంక, దిండి, ఎదుర్లంక నరసాపురపుపేట చెక్‌పోస్టుల్లో విస్తత తనిఖీలు నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గం, గోపాలపురం వద్ద రూ.3,44,100 నగదు సీజ్ చేశారు. ముమ్మిడివరం స్టేషన్ పరిధిలో రూ.2,00,000 విలువ చేసే యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న 2000 లీటర్ల డీజిల్ ఆయిల్‌ను సీజ్ చేశారు. 2024-సార్వత్రిక ఎన్నికల దష్ట్యా నియమించిన పోలీసు ఎన్నికల అబ్జర్వర్ ఎం.వి.చంద్రకాంత్ సఖినేటిపల్లి మండలంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికి ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. 2024- సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నియమించిన సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పరదీప్ కుమార్ ఆత్రేయపురం మండలం, రావులపాలెం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్‌ను తనిఖీ చేసి, సిబ్బందికి ఎన్నికల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

300 కుళాయి టాప్‌ల అపహరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జల జీవన్ మిషన్ పథకంలో ఇంటింటికీ వేసిన 300 కుళాయి టాప్‌లు దోచుకుపోయారని చినకొత్తలంక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐ.నాగార్జున పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. మండలంలోని చినకొత్తలంక గ్రామానికి జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి టాప్ కనెక్షన్ ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు సుమారు 300 కుళాయి టాప్‌లను దొచుకుపోయినట్టు శనివారం స్థానికులు గుర్తించి పంచాయతీ సిబ్బంది దష్టికి తీసుకురాగా, దీనిపై పంచాయతీ కార్యదర్శి నాగార్జున స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పోలీసులను ఆశ్రయించిన జంట

ప్రజాశక్తి రాజానగరం

నూతన వధూవరులు పెద్దల నుండి రక్షణ కల్పించాలని రాజానగరం పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఇరు పెద్దలతో మాట్లాడి పోలీసులు సమస్యలను పరిష్కరించారు. రాజమండ్రి రూరల్ మండలం కొంతమూరు గ్రామానికి చెందిన ములగలపల్లి రవికుమార్ మావయ్య కుమార్తె తణుకుకు చెందిన బాలాత్రిపుర సుందరి ప్రేమించుకున్నారు. వీరిద్దరూ శుక్రవారం కొంతమూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వివాహం చేసుకున్నారు. కుటుంబ గొడవలు ఉండడం వల్ల ఈ పెళ్లి వారికి ఇష్టం లేదని దీంతో శనివారం పోలీసులను ఆశ్రయించామన్నారు. దీనిపై పోలీసులు ఇరు పెద్దలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించారు.

ఎస్ఇబి దాడుల్లో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి గోపాలపురం

గోపాలపురం మండలంలో పలుచోట్ల ఎస్ఇబి దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాడ్‌కు తరలించినట్టు ఎస్ఇబి సిఐ కెవి.స్వామి శనివారం తెలిపారు. మండలంలోని నందిగూడెంలో 30 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బుచ్చియ్యపాలెంలో 30 లీటర్ల నాటు సారా కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. వీరిద్దరినీ రిమాండ్ కోసం తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలో శనివారం ఫుడ్ సేఫ్టీ లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శ్రీవేంకటేశ్వర ఫ్రొజెన్ ఫుడ్స్‌ను తనిఖీ చేశారు. ప్యాకింగ్ లైసెన్సు లేకపోవవడం, స్టాంప్ లేని 30 కిలోల తూకపు యంత్రాన్ని ఉపయోగించడం, కొన్ని ప్యాకింగ్ ఉత్పత్తులపై మెండిటరీ డిక్లరేషన్ లేకపోవడంతో చేత లీగల్ మెట్రాలజీ అధికారులు మూడు కేసులు నమోదు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక్క వెనీలా ఫ్రోజెన్ డెజర్ట్, చాకోబార్ మీడియం ఫ్యాట్ ఫ్రొజెన్ డెజర్ట్ నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించారు. సత్య సాయి ఫుడ్ ప్రోడక్ట్స్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ బృందంలోని ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రిమిడే స్ట్రాబెర్రీ ఫ్రొజెన్ డెజర్ట్, క్రిమిడే వెనీలా

ఫ్రొజెన్ ఫుడ్స్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

ఫ్రొజెన్ డెజర్ట్ నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించారు. గడువు ముగిసిన 6 (ఆరు) ఆర్టిఫీషియల్ ఫ్లేవర్ ఎమల్షన్ బాటిల్స్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రీజనల్ విజిలెన్స్ డిఎస్‌పి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఐస్‌క్రీమ్ తయారీదారులు, స్వీట్ స్టాల్స్, రెస్టారెంట్ల యాజమాన్యాలు వాటి పరిసరాలు, కిచెన్లు పరిశుభ్రంగా ఉంచాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని కోరారు. లేకుంటే సంబంధిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు నాగ వెంకట రాజు, భార్గవ మహేష్, జగన్నాథరెడ్డి, నవీన్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కరప

వేళంగి శాఖా గ్రంథాలయంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ పాట్నీడి వెంకట రంగయ్య సూచించారు. ఈ నెల 29 నుంచి జూన్ 07వ తేదీ వరకూ వేసవి శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ శిబిరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కథలు వినడం, పుస్తక సమీక్ష, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులంతా ఈ వేసవి విజ్ఞాన శిబిరాల్లో పాల్గొనాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల సిబ్బంది అందరూ కృషి చేయాలని ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన అన్నారు. శనివారం ఆమె స్థానిక ఆర్‌డిఒ కార్యాలయాన్ని సందర్శించి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనలతో పాటు కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎన్నికల నియమావళిపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. అనంతరం ఆమె ఆర్‌డిఒ కార్యాలయంలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, విఎస్‌టి బృందాల కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్ తనిఖీ చేశారు. ఎఫ్ఎస్‌టి బృందాలతో ఆమె మాట్లాడారు. ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీల ద్వారా ఎంత నగదును సీట్ చేశారు, ఎంత పరిధిలో తనిఖీలు చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. విఎస్‌టి బృందాలు ఎంత సమయం వీడియోగ్రాఫ్ రికార్డు చేస్తున్నారోనని

ఏర్పాట్లపై తెలుసుకుంటున్న అసిస్టెంట్ కలెక్టర్ భావన

ప్రశ్నించారు. రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతా రామారావు ఎన్నికలకు సంబంధించి చేసిన ఏర్పాట్లు, పూర్తి చేసిన ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎఒ సుబ్రహ్మణ్యం, పెద్దాపురం తహశీల్దారు శ్రీనివాసరెడ్డి, సామర్లకోట తహశీల్దారు శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దారులు భానుకుమార్, పద్మజ పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న రిటర్నింగ్ అధికారి

ఇవిఎం కమీషనింగ్ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

మే 7 నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా శిబిరంలో పాల్గొనే పెద్దాపురం నియోజకవర్గ ఇవిఎం కమీషనింగ్ సిబ్బందికి శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు ఇవిఎంల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భాగంగా ఆయన ఇవిఎంలను సీలింగ్ చేయడం,కనెక్ట్ చేయడం, టెస్ట్ చేయడం వంటి వాటిపై ఆయన శిక్షణ ఇచ్చారు.

శ్రీ ప్రకాష్‌లో 28 నుంచి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఈ నెల 28వ తేదీ నుండి మే 12వ తేదీ వరకు 15 రోజులపాటు వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ ప్రకాష్ తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో భాగంగా గుర్రపు స్వారీ, యోగా, స్విమ్మింగ్, క్రికెట్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, కర్ర సాము, సంగీతం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, థియేటర్ ఆర్ట్స్, రోప్ స్కిప్పింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలతో పాటు గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో అధ్యాపకులతో శిక్షణ ఇస్తామన్నారు. 4వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు.

కౌంటింగ్ సెంటర్ల వద్ద పటిష్ట భద్రత

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు శనివారం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన పటిష్ట భద్రతపై ఎన్నికల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తొలుత జెఎన్‌టియుకెలోని సివిల్ బ్లాక్‌ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన కాకినాడ సిటీ నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సూచనలు ఇచ్చారు. అనంతరం మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కూడా సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయా కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై

కౌంటింగ్ సెంటర్లను పరిశీలిస్తున్న ఆర్‌ఒ

చర్చించారు. కల్పించాల్సిన భద్రతపై సూచనలు ఇచ్చారు. ఆయన వెంట నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఇ రమేష్ బాబుబాబు ఎన్నికల అధికారులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ కాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలం, సోమవరం కాపురస్తులు, డోర్ నెం.1-8 కలిగిన పిన్నింటి వీరలక్ష్మి గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ యొక్క ఆస్థికి సంబంధించిన ది.15-04-2024 తేదీన పిన్నింటి వీరలక్ష్మి గారు, ఉలిసి అరుణ్‌కుమార్, పుగమళ్ల ద్రాక్షావేణి, నక్క దేవి నుంచి వ్రాయించుకున్న సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.8984/2024 గా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నా క్లయింట్ పేరున అనగా పిన్నింటి వీరలక్ష్మి పేరు మీద రిజిస్ట్రర్ కాబడినది. ఈ సెటిల్‌మెంట్ దస్తావేజుకి లింక్ డాక్యుమెంట్ అయిన డాక్యుమెంట్ నెం.277/1986 గా క్రయ దస్తావేజుగా ది.07-03-1986 తేదీన ఉలిసి చెల్లారావు గారి పేరు మీద రిజిష్టర్ కాబడి ఉన్నది. ఈ సదరు డాక్యుమెంట్ అనగా 277/1986 నా క్లయింట్ ఆస్థికి అనగా డాక్యుమెంట్ నెం.8984/2024 కు లింక్ డాక్యుమెంట్ అయిఉన్నది. ఈ లింక్ డాక్యుమెంట్ పోయినదని కిర్లంపూడి పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ. గారికి రిపోర్టు ఇవ్వడం జరిగినది. నా క్లయింట్ లింకు దస్తావేజులు **Veritas Finance Pvt.Ltd, Kakinada** బ్రాంచి వారికి తాకట్టు పెట్టి డబ్బులు అప్పుగా తీసుకొనచున్నారు. డాక్యుమెంట్ నెంబర్లు: 277/1986 దస్తావేజుకు ప్రత్యామ్నాయంగా సర్టిఫైడ్ కాపీని ఆ బ్రాంచికి హామీగా అందజేసినారు. కావున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల నా క్లయింట్‌కు తెచ్చి ఇవ్వగలరని కోరుచున్నాను.

ఆ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యడల దానిని ఎవరైనా వినియోగించిన యడల చట్ట విరుద్ధం అగును. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావున ఈ ప్రకటన జారీచేయడమైనది.

వి.సుగుణమ్మ,
అడ్వకేట్, పురం వారి వీధి, జగన్నాథపురం,
కాకినాడ-2. సెల్: 99126 58466

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, రాయభూపాల కొత్తూరు, డోర్ నెం.3-200రు, జుజ్జువరపు వీరబాబు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ యొక్క ఆస్థికి సంబంధించిన ది.04-03-2023 తేదీన జ్యోతుల నారాయణమూర్తి గారి కుమారుడు జ్యోతుల సూర్య ప్రకాష్ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రియ దస్తావేజు నెం.947/2022 సబ్-రిజిస్ట్రార్ ఆఫీసులో నా క్లయింట్ పేరున అనగా జుజ్జువరపు వీరబాబు చౌదరి పేరు మీద రిజిస్ట్రర్ కాబడినది. ఈ క్రయ దస్తావేజుకు సంబంధించిన లింకు డాక్యుమెంటు అయిన డాక్యుమెంట్ నెం.786/2010, 1303/1995 పోయినదని పెద్దాపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ. గారికి రిపోర్టు ఇవ్వడం జరిగినది. నా క్లయింట్ లింకు దస్తావేజులు **Veritas Finance Pvt.Ltd, Kakinada** బ్రాంచి వారికి తాకట్టు పెట్టి డబ్బులు అప్పుగా తీసుకొనచున్నారు. డాక్యుమెంట్ నెంబర్లు: 786/2010, 1303/1995 దస్తావేజులకు ప్రత్యామ్నాయంగా సర్టిఫైడ్ కాపీని ఆ బ్రాంచికి హామీగా అందజేసినారు. కావున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ దస్తావేజులు దొరికిన యెడల నా క్లయింట్‌కు తెచ్చి ఇవ్వగలరని కోరుచున్నాను.

ఆ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యడల దానిని ఎవరైనా వినియోగించిన యడల చట్ట విరుద్ధం అగును. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావున ఈ ప్రకటన జారీచేయడమైనది.

వి.సుగుణమ్మ,
అడ్వకేట్, పురం వారి వీధి, జగన్నాథపురం,
కాకినాడ-2. సెల్: 99126 58466

BANK DEPOSIT BONDS పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ నగర కాపురస్తురాలు వాయుగుండ్ల చెంచురామయ్య గారి భార్య **వెంకటలక్ష్మి సుజాత** మాకు యిచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు వెంకటలక్ష్మి సుజాత గారి తండ్రిగారైన గొంట్ల వెంకట సూర్యనారాయణ ఆయన జీవితకాలంలో

1) F.D. No.FD-1-356117
2) F.D. No.FD-1-356118
3) F.D. No.FD-1-356350
4) F.D. No.FD-1-356351
5) F.D. No.FD-1-356372
6) F.D. No.FD-1-356373

పై ఉదహరించిన బ్యాంక్ డిపాజిట్ బాండ్స్ ది కాకినాడ కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారి డిపాజిట్లు అయ్యి ఉన్నవి. గొంట్ల వెంకట సూర్యనారాయణ గారు ది.03-04-2021 తేదీన అనారోగ్యంతో కాలంచేసియున్నారు. ఈ డిపాజిట్లపై నామినీ మా క్లయింటు అయి ఉన్నది. ఆయన జీవితకాలంలో ఆ డిపాజిట్లు మా క్లయింటుకు యిచ్చియున్నారు.

ది.20-04-2024వ తేదీన నా క్లయింటు పైన ఉదహరించిన బ్యాంకు డిపాజిట్లు పర్సులో పెట్టుకొని ఆటోలో తన ఇంటివద్ద నుండి బయలుదేరినారు. మార్గమధ్యలో అర్జెంటుగా ఫోన్ రాగా అర్జెంటుగా ఆటోదిగి పర్సుని మర్చిపోయి వేరే ఆటోలో ఇంటికి వెళ్ళినారు. అప్పటి నుండి ఇప్పటివరకు పర్సు గురించి ఎన్ని ఆటోలను ఎంక్వయిరీ చేసినా దొరికి యుండలేదు.

కావున పైన ఉదహరించిన బ్యాంక్ డిపాజిట్ బాండ్లు మాకు తెచ్చి యిచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

ఎస్.నూకరాజు, అడ్వకేట్
డో.నెం.7-1-27/2, శేషగిరిరావు వీధి,
రామారావుపేట, కాకినాడ, సెల్: 9848524409

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మర ప్రచారం

వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి తలారి ప్రచారం

ప్రజాశక్తి-చాగల్లు

కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం దారవరం, మల్లవరం, చంద్రవరం గౌరుపల్లి కుంకుడిమిల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి తలారి వెంకట్రావు పాల్గొనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే మరల రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మద్దతుగా కొవ్వూరు నియోజవర్గ ఎంఎల్‌ఏగా తనకు రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎంపీగా డాక్టర్ గూడూరు శ్రీనివాస్ కు రాబోవు మే13న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి, మద్దుకూరి రవి, కె.వెంకటేశ్వరరావు, కౌరు శ్రీనివాసు, డాక్టర్ చెల్లింకుల మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం దారవరం మల్లవరం చంద్రవరం గౌరుపల్లి కుంకుడిమిల్లి గ్రామాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలో కొవ్వూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి మద్దుకూరి రవి, కె.వెంకటేశ్వరరావు, కౌరు శ్రీనివాసు, డాక్టర్ చెల్లింకుల మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పెల్లలో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి చిర్ల..

ఆలమూరు : వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి మండలంలోని చొప్పెల్ల, నవాబుపేటలో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా జగనన్న ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేసి చూపించామన్నారు. ప్రజలు జరిగిన మంచిని గమనించి మంచి చేసే జగనన్న ప్రభుత్వానికే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరల పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

ప్రచారంలో 'తోట' కుటుంబం

గోకవరం : సంజీవయ్య నగర్ లో శనివారం ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి తోట నరసింహం కుమార్తె తోట ప్రసూన్న, కోడలు తోట శ్రీనిధి స్థానిక వైసిపినాయకులు,కార్యకర్తలుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, అందరికీ మంచి చేయడానికి నిస్వార్థంతో పనిచేస్తున్నామని అన్నారు. జగ్గంపేట వైసిపి అభ్యర్థి తోట నరసింహం కుమార్తె తోట ప్రసున్న తోట శ్రీనిధి అన్నారు.. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ అభివద్ధి,సంక్షేమం వివరిస్తూ, ఓట్లు అభ్యర్థించారు. వైసిపి పభుత్వం హయాంలో గ్రామాలలో రూపురేఖలు మార్చడం జరిగిందని అందులో భాగంగా సిసి రోడ్లు, సిసి డ్రయిన్లు, ఓహెచ్‌ఆర్ ట్యాంకులు శ్మశాన వాటిక ఆధునికరణ పనులు, అంగన్‌వాడీ భవనాలు మొదలైన నిర్మించారన్నారు. వివక్షకు తావు లేకుండా లబ్ధిదారులకు అమ్మ ఒడి, చేయుత,ఆసరా వంటి సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధి దారుల అకౌంట్లోకి వైసిపి ప్రభుత్వం జమచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

నేడు 'ప్రజాగళం' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట మండలం మోడే కుర్రు, ఆవిడి, కండ్రిగ గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొత్తపేట మండల టిడిపి కార్యదర్శి కుంచే సుధీర్ బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆవిడి గ్రామంలో మాట్లాడుతూ మోడే కుర్రు గ్రామంలో సాయంత్రం 4 గంటలకు, అవిడిలో 5 గంటలకు కండ్రిగలో 6 గంటలకు ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి బండారు సత్యానందరావును, కూటమి బలపరిచిన అమలాపురం టిడిపిఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని సుధీర్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి- చాగల్లు

మండలంలోని ఎస్.ముప్పవరం, గారపాడు గ్రామంలో శనివారం కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణ కుమారి, ఇంటింటా కాంగ్రెస్ పార్టీ పథకాలు గురించి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అర్హత కలిగిన ప్రతి పేద మహిళా అకౌంట్‌లో రూ. 8333 సాధారణ ఖర్చులకు వేస్తామని, ఇల్లు లేని పేద కుటుంబానికి రూ.5 లక్షలతో ఇల్లు నిర్మిస్తామన్నారు. అలాగే ఎన్‌ఆర్‌ఇజిఎస్ రోజు కూలీలకు రూ.400 పెంచుతామన్నారు. అలాగే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, గిట్టుబాటు ధర కల్పిస్తామని, పేద పిల్లలకు ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్యా అందిస్తామని అరుణ కుమారి ఇంటింటా ప్రచారం చేశారు. కేంద్రం లో రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయడానికి, రాష్ట్రం లో ప్రత్యేక హోదా అమలు జరగాలి అంటే మీరు అందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాగల్లు మండలం అధ్యక్షులు బోనిగే రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా ముందుండి నడిపించారు. పి సి సి డెలిగేట్ గెడ్డం సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొణిదల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి ప్రభాకర్ చౌదరి, జిల్లా సెక్రటరీ కొయ్య వెంకట్‌రావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందె వెంకట నాగభూషణం, బిసి సెల్ నాయకులు మీసాల సత్యనారాయణ, మండలం ఎస్ సి సెల్ అధ్యక్షులు గుమ్మాపు జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం చేస్తున్న అరుణకుమారి

గ్రామాల్లో ఎంఎల్‌ఎ వేగుళ్ల ప్రచారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలం లోని అంగర, పడమర ఖండ్రిక,కపిలేశ్వరపురం , తాతపూడి, గ్రామాలలో కూటమి బలపరిచిన మండపేట నియోజకవర్గం ఎంఎల్‌ఏ వేగుళ్ల జోగేశ్వరావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఏ వేగుళ్లతో పాటు జనసేన పార్టీ వేగుళ్ల లీలా కష్ణ పాల్గొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు వీరికి బ్రహ్మరథం పట్టారు. భారీగా టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు బైక్‌ల పై ర్యాలీగా రాగా ఎంఎల్‌ఏ వేగుళ్ళ ప్రచార రథంపై ప్రతి వీధి తిరుగుతూ.మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. సిఎం జగన్ సంక్షేమం పేరిట రాష్ట్రం ను అప్పుల ఉబిలోకి నెట్టారని ఎంఎల్‌ఏ వేగుళ్ల విమర్శించారు. అమలాపురం పార్లమెంటు టిడిపి అధికార పార్టీ ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, రెడ్డి ప్రసాద్, త్రిపురశెట్టి నాని,పెద్దిరెడ్డి తమ్మయ్య,ఆచంట సత్య నారాయణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

మండలంలోని తాతపూడి గ్రామం అరుంధతి పేటకు చెందిన పలువురు శనివారం వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బుంగ అశోక్, ఆకుమర్తి కమల్, యార్లగడ్డ దొరబాబు, యార్లగడ్డ శేఖర్, కొడమంచలి విజయ్, యార్లగడ్డ రాజు, తాతపూడి శేఖర్, తాతపూడి శరత్ తదితరులు ఎంఎల్‌ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరందరికీ ఎంఎల్‌ఏ పార్టీ కండువాను కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దివ్య

పట్టణంలోని 4వ వార్డులో సూర్య ప్రకాష్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం వైసిపి అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ సతీమణి శ్రీ దివ్య పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణం లోని 4వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివద్ధి కార్యక్రమాలు వివరించారు. వాటిని కొనసాగించాలని దీనికి ప్రజల మద్దతు కావాలన్నారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, శ్రీధర్, వైస్ ఛైర్మన్ కోలమూరు శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిల్లర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపిలో పలువురి చేరిక

పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతిసున్న నాయకులు

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరంలో మండల వైసిపి అధ్యక్షుడు కొమ్ముల రాము అధ్యక్షతన మాజీ ఎంఎల్‌ఏ నీతిపూడి గణపతిరావు తనయుడు గణేష్‌బాబు, మనుమడు గణపతిరావు, వివిధ పార్టీల నుంచి పలువురు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జననేత జగన్‌ను ఆదరించేందుకు గణేష్ బాబు మద్దతుదారులందరూ వైసిపి విజయానికిసహకరించాలని పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ కోరారు ఈ నెల 29న అంబాజీపేటలో నిర్వహించే సిఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపిచ్చారు. వివిధ పార్టీల నుంచి వైసిపిలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు ఈ సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ పాముల రాజేశ్వరి దేవి, డిఎంఆర్.శేఖర్, చెల్లిబోయిన శ్రీనివాస్, ఎంపిపి కుసుమ వనజ కుమారి, శ్రీధర్, కటకంశెట్టి ఆదిత్య, జక్కంపూడి తాతాజీ, తులా గోపాలకష్ణ, ఆదుర్రు, మొగలికుదురు, నగరం, పాశర్లపూడి, ఎంపిటిసి సభ్యులు, కొనుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా 'దాట్ల' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మండలంలో ఇంటింటా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఠాణేలంక, పళ్ళవారిపాలెం, క్రాప చింతలపూడి పాలెం, కమిని గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. సుమారు 50 మంది టిడిపి లో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, దొమ్మేటి రమణ కుమార్, గుద్దటి జమ్మి తదితరులు పాల్గొన్నారు.

కూటమి బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా..

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్, కూటమి బలపరిచిన రాజమహేంద్రవరం బిజెపి ఎంపి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిలకు మద్దతుగా ఉండ్రాజవరం మాజీ సర్పంచ్, నియోజకవర్గ టిడిపి నాయకులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం గ్రామం లోని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. దుర్గేష్ కుమార్తె రంగ ప్రియ గ్రామంలో 13, 15వ వార్డులలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన అభ్యర్థి గుర్తు గాజుగ్లాసు, పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గుర్తు కమలం పువ్వును ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కుదప చక్రపాణి, రెండు పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వ్యయ అంచనాలను పరిశీలించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్ ఐఆర్‌ఎస్ సూచించారు. ముమ్మిడివరం అసెంబ్లీ 43 నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్ శనివారం ఆర్‌ఒ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, అభ్యర్థులు చేసే వ్యయ పరిశీలనలో ప్రతి అంశాన్ని సూక్ష్మ పరిశీలన చేయాలని ఆదేశించారు. న సమావేశంలో ఆర్‌ఒ మదన్ మోహన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమేష్‌కుమార్

వైసిపి నాయకులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కడియం

జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి, మండల జెసిఎస్ కన్వీనర్ తాడాల విష్ణు చక్రవర్తి ఆధ్వర్యంలో కడియం మండలంలోని వైసిపి ముఖ్య నాయకులతో శుక్రవారం రాత్రి మంత్రి, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకష్ణ, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన నుంచి వైసిపిలోకి పలువురు భారీగా చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలపై ప్రజలలో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో విజయం సాధించేది మనమేనని కార్యకర్తలు నాయకులకు భరోసా కల్పించారు. జగన్ ప్రభుత్వం లో రాష్ట్రంలో రెండు వేల పరిశ్రమలు, నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ప్రజలందరూ జగన్ కు మరో మారు అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే మా ఇద్దరినీ గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ఆత్మీయ సమావేశంలో డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ షర్మిళారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు స్టాలిన్, గిరిజాల బాబు, అన్నందేవుల దుర్గారావు, తాటికొండ విష్ణు, టేకి శ్రీను, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కొండపల్లి పట్టియ్య, దాసరి శేషగిరి, ఉటూకూరి శైలజ, అన్నందేవుల శ్రీను, సాపిరెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన మహిళలతో వైసిపి నాయకులు

ఓటింగ్ సజావుగా జరిగేందుకు కృషి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అమలు చేస్తూ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్లు కృషి చేయాలని కాకినాడ జిల్లా సాధారణ పరిశీలకులు ఎస్.గణేశ్, రాజేశ్ జోగ్‌పాల్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ జిల్లా సాధారణ పరిశీలకులు ఎస్.గణేశ్, రాజేశ్ జోగ్ పాల్ తో కలిసి హాజరయ్యారు. కాకినాడ జిల్లాలో 356 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామని, ఈ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు. మైక్రో అబ్జర్వర్లందరూ జిల్లా సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో పని చేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ అంతటినీ పరిశీలించడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు విధులు అత్యంత కీలకమైనవని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 419 మంది ఉద్యోగులు పాల్గొన్నారని కలెక్టర్ తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన పెంపొందించుకుని విధినిర్వహణలో రిపోర్టులు సక్రమంగా నమోదు చేయాలని జిల్లా

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్, పరిశీలకులు

పరిశీలకులు ఎస్.గణేశ్ తెలిపారు. పోలింగ్ రోజున తమ కేటాయించిన పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోల్ మైక్రో అబ్జర్వర్లు సమక్షంలో నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, నీటి సరఫరా, ర్యాంప్ ఇతర సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు మే 13న జిల్లాలో జరిగే ఓటింగ్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా పరిశీలకులు రాజేశ్ జోగ్ పాల్ అన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియలో జరిగే ప్రతి సంఘటనను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి సమస్యాత్మకమైన సంఘటన చోటు చేసుకున్న వెంటనే జిల్లా పరిశీలకుల దష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

పాత కోరంగిలో ప్రచారం చేస్తున్న పొన్నాడ

కోరంగిలో పొన్నాడ, పితాని ప్రచారం

ప్రజాశక్తి-తాళ్లరేవు

ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకష్ణ కోరంగి పంచాయతీలో శనివారం విస్తతంగా ప్రచారం చేశారు. బొడ్డువాని లంక బిసి, ఎస్‌సి పేటలో ఇంటింటికీ తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం పాత కోరంగి బైక్ ర్యాలీ ద్వారా ప్రచారం చేసి, ఎస్‌సి పేటలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, జెడ్‌పిటిసి సాగర్, సర్పంచ్ పెయ్యల మంగేష్, ఎంపిటిసి పోతుల రత్నకుమారి, వేగేశ్న రామరాజు (రమేష్ రాజు), నరాల హేమసుందర్, నరాల రామకృష్ణ, పితాని సత్తిబాబు, గెద్దాడ బూరెయ్య, పెంకే రామకృష్ణ, టేకుమూడి త్రిమూర్తులు, నల్లి శ్రీనివాస్, కడలి శ్రీను, కొపనాతి నాగరాజు, దున్నా శ్రీకాంత్, వపన రామకృష్ణ, పిల్లి వీరబాబు, కొప్పిశెట్టి వెంకట్, కొటికలపూడి చంద్రశేఖర్, బొంతు మోహన్, యర్రంశెట్టి అప్పారావు, మట్ట లింగమూర్తి, ధూళిపూడి బాబీ, దున్నా జనార్ధనరావు, శ్రీకాంత్, రేకాడి నరసింహమూర్తి, మాన శ్రీను పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న వైసిపి అభ్యర్థి వంగా గీత, దొరబాబు

'అభివృద్ధి సంక్షేమమే గెలిపిస్తుంది'

ప్రజాశక్తి-పిఠాపురం

తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమమే తనను గెలిపిస్తుందని కాకినాడ ఎంపీ, వైసిపి పిఠాపురం ఎంఎల్ఎ అభ్యర్థి వంగా గీత అన్నారు. శనివారం మండలంలో కుమారపురం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వైసిపి పెద్దాపురం ఎంఎల్ఎ అభ్యర్థి దవులూరి దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌పై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌దే అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థినిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్‌కు రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కామేశ్వరరావు, జెడ్‌పి వైస్ చైర్మన్ బుర్ర అనుబాబు, నాగమల్లేశ్వరి, వర్ధినీడి సుజాత, జవ్వాది నాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకూ రక్షణ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో అన్ని వర్గాలకూ రక్షణ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి ఎంఎం.పల్లంరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు అభ్యర్థి నిరుకొండ సత్యనారాయణతో కలిసి శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాటలు ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జాతీయ సమగ్రత, శాంతి, సౌభ్రాతత్వం నెలకొల్పడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. దేశంలో మైనారిటీలు బిక్కుబిక్కుమంటూ బతుకులు ఈడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వివరించారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్, వామపక్ష పార్టీలకు ఓట్లు వేయడం ద్వారా దేశాన్ని రక్షించుకోవాలని ఆయన కోరారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న పల్లంరాజు, నాయకులు

నిరుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి, వైసిపి పార్టీలు అవినీతి మయం అయ్యాయయన్నారు. అమలు కానీ హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని చెప్పారు. ప్రజలు అర్థం చేసుకుని కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొయ్యేటి సూర్యప్రకాశరావు, కొప్పన కోటేశ్వరరావు, కరణం శ్రీనివాస్, మొయ్యేటి నారాయణ, తాతపూడి జార్జి రాజు ఉన్నారు.

పెనుమల్లలో ప్రచారం చేస్తున్న సుభాష్

పెనుమల్లలో వాసంశెట్టి సుభాష్ ప్రచారం

ప్రజాశక్తి-కాజులూరు

కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ పెనుమల్లలో శనివారం ప్రచారం చేశారు. ఉదయం ఎనిమిది గంటల నుండి సూపర్ సిక్స్ పథకాలను వివరించడంతోపాటు రాష్ట్ర భవిష్యత్తు టిడిపితోనే సాధ్యమని ఉపాధి అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలు వెళుతోందని తెలిపారు. ఓటరు విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి విజయం చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పేపకాయల బాబ్జి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొండా వెంకన్న, క్లస్టర్ ఇన్‌ఛార్జి వనుం వీరబ్రహ్మం, గుబ్బల యేసు రాజు, జక్కుల రిశ్వంత్ రాయ్ పాల్గొన్నారు.

రౌతులపూడిలో వరుపుల ప్రచారం

ప్రజాశక్తి-రౌతులపూడి

మండల కేంద్రమైన రైతులపూడిలో వైసిపి ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎంఎల్‌సి అనంత ఉదయ భాస్కర్ శనివారం గడపగడపకు వైసిపి కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. ఎన్నికల్లో వైసిపికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ్ మూర్తి, వైసిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి జమీలు, డిసిసిబి డైరెక్టర్ మధు, సర్పంచ్ అర్జమ్మ, ఉప సర్పంచ్ భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏలేశ్వరంలో పవన్ కల్యాణ్ సభ

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక సమస్యలనుపై కొనసాగుతున్న పవన్ కళ్యాణ్ వారాహి బహిరంగ సభ ఆదివారం ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో నిర్వహిస్తున్నట్లు కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభ, జనసేన ఇన్‌ఛార్జి వరుపుల తమ్మయ్యబాబు తెలిపారు. నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీగా ఉన్న ఏలేశ్వరంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బాలాజీ సెంటర్లో పవన్ కళ్యాణ్ వారాహి వాహనంపై నుండి ప్రసంగిస్తారన్నారు. ఈ బహిరంగ సభను జనసైనికులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారుకోరారు.

44వ డివిజన్‌లో కొండబాబు ప్రచారం

ప్రజాశక్తి-కాకినాడ

గంజాయి, రౌడీయిజం నుండి కాకినాడను కాపాడుకుని రాబోయే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో కాకినాడ స్మార్ట్ సిటీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తామని టిడిపి కాకినాడ సిటీ అభ్యర్థి వనమాడి కొండబాబు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం కొండబాబు స్థానిక 44వ డివిజన్ శారదా దేవి ఆలయం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో తన అక్రమ సంపాదన కోసం కాకినాడ నగర అభివృద్ధిని ఎంఎల్ఎ ద్వారంపూడి భ్రష్టు పట్టించారన్నారు. గంజాయికి రౌడీయిజానికి, భూ కబ్జాలకు, దోపిడీదారులకు కాకినాడను అడ్డాగా మార్చి విచ్చలవిడిగా దౌర్జన్యాలు చేస్తున్నారన్నారని, వైసిపి పాలనలో కాకినాడ నగర ప్రజలకు ఒరిగిందేమీ లేదని చెప్పారు. నగరంలో అరాచక పాలన కొనసాగించారని, నగర ప్రజలు పన్నుల రూపంలో కార్పొరేషన్‌కు చెల్లించిన కష్టార్జితాన్ని అనాలోచిత నిర్ణయాలతో దుర్వినియోగం చేసి కార్పొరేషన్ స్మార్ట్ సిటీ నిధులను దోచుకుని కాకినాడ నగరపాలక సంస్థను దివాళా తీసే పరిస్థితికి ద్వారంపూడి తీసుకు వచ్చారన్నారు. ప్రతి పేదవాడికీ కడుపునిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో గత తెలుగుదేశం ప్రభుత్వం

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కొండబాబు

అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే వాటిని కూడా మూసి వేయించారన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తెరిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, సంగిశెట్టి అశోక్, నాయకులు బొల్లోజు ఉమామహేశ్వరరావు, కలిదిండి సురేష్, జనసేన నాయకులు ఇమ్మిడిశెట్టి వెంకటరమణ, తోట కుమార్, బిరదా ప్రభావతి, ఇమ్మిడిశెట్టి రవణమ్మ, ముల్లేటి భగవాన్, రాయుడు నాగేశ్వరరావు, అగ్రహారపు సతీష్, కాళ్ల సత్తిబాబు, బల్లంకి రాజ్ కుమార్, రాయుడు సుధాకర్, అంకం నాయుడు, పల్లా లక్ష్మి పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న వర్మ

29, 30న పిఠాపురంలో పవన్ కల్యాణ్ రోడ్ షోలు

ప్రజాశక్తి-పిఠాపురం

ఈ నెల 29, 30 తేదీల్లో పిఠాపురం పట్టణంలో కూటమి బలపరిచిన ఎంఎల్ఎ అభ్యర్థి పవన్ కళ్యాణ్ రోడ్‌షోలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంఎల్ఎ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌విఎస్ఎన్.వర్మ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న పవన్ కల్యాణ్ గొల్లప్రోలు మండలంలో చెందుర్తి నుండి బయలుదేరి వన్నెపూడి, కొడవలి, వెల్దుర్తి మీదుగా పి.తిమ్మాపురం, బి.కొత్తూరు, గోకివాడ, జములపల్లి, నరసింగపురం, లక్ష్మీనరసాపురం, విరవాడ, గంగానగరం, విరవ, మల్లాం, జల్లూరు, కందరాడ, కుమారపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం, రోడ్డు షో నిర్వహిస్తారని 30వ తారీఖున చిత్రాడ మీదుగా గొల్లప్రోలు టౌన్‌లో రోడ్ షో నిర్వహిస్తారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఏలేరు ఫేజ్-1 సాధించి, స్లూయిజ్‌లు కట్టించామని, పురుషోత్తపట్నం తీసుకు వచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏలేరు ఆధునీకరణ, పురుషోత్తపట్నం ప్రారంభిస్తామన్నారు. కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఒకటో తారీఖున అందజేసే పెన్షన్లు ఇంటింటికీ తిరిగి ఇచ్చేలాగా అధికారుల చర్యలు తీసుకోవాలని, పెన్షన్ తీసుకోవడానికి వచ్చేవారు వడ దెబ్బ బారిన పడకుండా సచివాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.కనకరావుకు వర్మ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండేపూడి ప్రకాశరావు, నల్ల శీను, కృష్ణ, రాయుడు శ్రీనుబాబు, బంగారు బాబు తదితరులు ఉన్నారు.

స్టేషన్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న డిఆర్ఎం

రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను రైల్వే డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ శనివారం సాయంత్రం పరిశీలించారు. సాయంత్రం డిఆర్ఎం సతీ సమేతంగా సామర్లకోట రైల్వే స్టేషన్‌కు చేరుకొని జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చిన డిఆర్ఎం దంపతులకు స్టేషన్ సూపరిండెంటెంట్ కె.రమేష్ పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు పంచారామ క్షేత్రం అయిన స్థానిక భీమేశ్వర ఆలయానికి చేరుకొని భీమేశ్వరుని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం దంపతులకు ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఆలయ నంది మండపంలో ఆశీర్వచన పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డిఆర్ఎం దంపతుల వెంట రైల్వే స్టేషన్ సూపరిండెంటెంట్ రమేష్, పలు రైల్వే శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

సైన్స్ మ్యాజిక్‌పై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

స్థానిక రామారావు పేటలోని యాక్ట్ సైన్స్ సెంటర్‌లో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు మూడో రోజు శనివారం సైన్స్ మ్యాజిక్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిక్షణా శిబిరంలో విద్యార్థులకు మంటలు తినడం, చేతుల్లో మంటలు సష్టించడం, పాలను డ్రింకుగా మార్చడం, డ్రింకును నీళ్లుగా మార్చడం, న్యూస్ పేపర్‌ను చింపలేకపోవడం వంటి పలు సైన్స్ ట్రిక్స్‌పై అవగాహన కల్పించారు.

దత్తత ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఆవులు

రైతులకు సత్యదేవుని గోవుల దత్తత

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం గోశాలకు చెందిన జాతి ఆవులను రైతులు పెంచుకోవడానికి దేవస్థానం అధికారులు సిద్ధం చేశారు. ఈ ఆవులను, దూడలను తీసుకునేందుకు ఆసక్తిగల రైతులు ఆధార్, పట్టాదారు పాసుబుక్‌తో సంప్రదించాలని తెలిపారు.

వల్లభ స్వామికి రూ.3.12 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,43,130, అన్నదాన విరాళాల ద్వారా రూ.48,110, కేశఖండన ద్వారా రూ.12,960, తులాభారం ద్వారా రూ.300, స్వామి వారి కానుకల ద్వారా రూ.8,000 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాస్ తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం చేస్తున్నామని చెప్పారు.

బాబు హయాంలోనే యువతకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గండేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న తేజస్విని

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హైటెక్ సిటీ నిర్మించి రెండు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించారని టిడిపి ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని అన్నారు. శనివారం గండేపల్లి మండలం జెడ్.రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్లో టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు అధ్యక్షతన జరిగిన నూతన ఓటర్లతో జ్యోతుల నెహ్రూ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి ప్రొఫెషనల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు తేజస్విని, జగ్గంపేట నియోజకవర్గంలో కూటమి బలపరిచిన టిడదిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. నూతన ఓటర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు లేక ఐదేళ్లుగా అనేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఏదో ఒక పని చేసుకుందామని పక్క రాష్ట్రాలకు వలస పోతున్నామని చెప్పారు. అక్కడ కూడా అవహేళనగా మీ రాష్ట్రానికి రాజధాని ఏదంటూ ఎద్దేవా చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు మళ్లీ రాష్ట్రానికి అవసరమని ఆయన వస్తే పరిశ్రమలు, రాష్ట్ర అభివద్ధి జరిగి యువతకు ఉద్యోగాలు వస్తాయని ఉద్దేశంతో మేమందరం కూటమికి మద్దతు ఇస్తున్నామంటూ తెలిపారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ రాళ్లగుట్టలను కూడా హైటెక్ సిటీగా మలిచి రూ.రెండు లక్షల కోట్ల ఐటీ గ్రోత్ సాధించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఈ నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ సాగునీరు తాగునీరు కోసం అహర్నిశలు కృషి చేశారని, సిమెంట్ రోడ్లు మౌలిక వసతులతో అభివృద్ధి చేసిన నాయకుని గెలిపించుకుంటే భారీ పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు. నెహ్రూ మాట్లాడుతూ ఇవి తనకు చివరి ఎన్నికలని, ప్రజల కోసం రాబోయే ఐదేళ్లు పని చేస్తానని చెప్పారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో 20వేల ఉద్యోగాలు కల్పిస్తానని, కార్పొరేట్ స్థాయి హాస్పటల్ తీసుకొచ్చి ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, కోర్పు సాయి తేజ, పరిమి బాబు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, జాస్తి వసంత్, సుంకవిల్లి రాజు, బొల్లంరెడ్డి రామకష్ణ, ఎలమాటి కాశి, అడబాల భాస్కర్‌రావు, అడబాల రామాంజనేయులు, కంటిపూడి సత్తిబాబు, కేతిన వెంకన్న చౌదరి, దిడ్డి శ్రీను, యర్రంశెట్టి బాబ్జి, కుంచే రామకృష్ణ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ ఉషారాణి

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్(ఎంసిసి) కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి అన్నారు. శనివారం పెద్దాపురం మండలం గుడివాడ, మర్లావ గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు భారతి, నిర్మల, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం అక్రమ నిల్వలపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-పిఠాపురం

పభుత్వ మద్యం షాపు వద్ద నిరసన చేపడుతున్న వర్మ

సార్వత్రిక ఎన్నిక నేపథ్యంలో పిఠాపురంలో అధికారులు భారీ ఎత్తున గుర్తించిన అక్రమ మద్యం నిల్వలపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంఎల్ఎ ఎస్వీఎస్ఎన్ వర్మ డిమాండ్ చేశారు. స్థానిక సాయిబాబా గుడి సమీపంలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద వర్మ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో నిన్నటి రోజున ప్రభుత్వాధికారులు అక్రమంగా నిల్వ చేసిన సుమారు రూ.కోటి విలువైన మద్యం బాటిల్స్‌ను సీజ్ చేశారన్నారు. తాను 20 రోజులు క్రితమే డెమో వెహికల్ వచ్చింది, ఈ వాహనం అడ్డుపెట్టి అధికారుల దష్టి మళ్ళించి మందు బాటులు, డబ్బు వచ్చిందని చెప్పానని గుర్తు చేశారు. నేడు అదే నిజమైందన్నారు. ఆ మందు ఈ రాష్ట్రంలోది కాదని, గోవాకు చెందినదని ప్రజలు ఈ కల్తీ మద్యం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని భయపడుతున్నామన్నారు. పవన్ కళ్యాణ్‌ను ఓడించేందుకే అక్రమ మద్యం నిల్వలు, డబ్బులు పంచి పెడుతున్నారని ఆరోపించారు. సదరు సంఘటనపై అధికారులు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని కోరారు. అధికార పార్టీ ఎన్ని ప్రలోబాలకు గురి చేసినా పవన్ రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా గెలిచి తీరుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండేపూడి ప్రకాష్, ఎస్.గంగాధరరావు, ప్రకాష్, బంగారు బాబు, కృష్ణ, దానం లాజర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం ప్రచారంలో వైసిపి అభ్యర్థి దొరబాబు

'వైసిపితోనే సంక్షేమం సాధ్యం'

ప్రజాశక్తి - పెద్దాపురం

పేద, అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైసిపిని గెలిపించాలని వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక 9వ వార్డు పరిధిలోని పద్మనాభ కాలనీ, కొండయ్య పేట తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, ఆ వార్డ్ కౌన్సిలర్ పెంటకోట సత్తిబాబు, వైసిపి నాయకులు చింతంరెడ్డి వీరబాబు, సింగం శ్రీనివాసరావు, పెదిరెడ్డి పోలారావు, టి.సత్తిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, విడదాసరి రాజా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికునికి వివేకానంద సమితి చేయూత

ప్రజాశక్తి-ఏలేశ్వరం

సాయం అందించిన సభ్యులు

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికుడు పెదపాటి ముసలయ్యకు ఎర్రవరం వివేకానంద సేవా సమితి సభ్యులు శనివారం నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ సిరిపురానికి చెందిన పెదపాటి ముసలయ్య ఎర్రవరంలో పారిశుధ్య కార్మికునిగా పని చేస్తున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి ఆపరేషన్ చేయించు కోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాడు. దీంతో తమ సభ్యులు 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర గోవింద్, అడపా శివప్రసాద్, కొల్లా శ్రీనివాస్, సాయి శ్రీను ఉన్నారు.

జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన యనమల కృష్ణుడు

జగన్ సమక్షంలో వైసిపిలోకి కృష్ణుడు

ప్రజాశక్తి-కోటనందూరు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ సమక్షంలో యనమల కృష్ణుడు తెలుగుదేశం పార్టీని వీడి వైసిపిలో చేరారు. శనివారం తాడేపల్లిగూడెంలో జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ పార్టీ నిబంధనలకు వైసిపి గెలుపునకు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, పోలినాటి శేషగిరి, లెక్కల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులు బాధ్యతగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పోలింగ్ ప్రక్రియ సజా వుగా నిర్వహించేందుకు ఎన్నికల విధులలో నిమగ్నమై వున్న అధికా రులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ , వీడియో బృందాలతో పాటుగా మిగిలిన బృందాల్లోని ఉద్యోగులందరూ పోలీస్ అధికారు ల సమన్వయంతో అక్రమ మద్యం, నగదు అక్రమ రవాణా, గిఫ్ట్ ఆర్టికల్స్ రవాణాను పూర్తిగా అరికట్టాలన్నా రు. జిల్లాలో 1644 పోలింగ్ కేంద్రా ల్లో పోలింగ్ నిర్వహిస్తారన్నారు. రామచంద్రపురం అసెంబ్లీ నియోజ కవర్గంలో 239, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో 268, అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గంలో 235, రాజోలు నియోజక వర్గం లో 205, పి.గన్నవరంలో 212, కొత్తపేటలో 262, మండపేట అసెంబ్లీ నియోజకవర్గం లో 223 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లో తప్పనిసరిగ్గా కనీస సౌకర్యాలు ఉండేటట్లు చర్యలు తీసుకున్నామన్నారు జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన వద్దులు 8,343 మంది వరకు ఉన్నారని, వికలాంగులు 25,998, యువ ఓటర్లు.36,000 వరకు ఉన్నారన్నారు వెబ్ కాస్టింగ్, అభ్యర్థి ఖర్చు వివరాలు నమోదుతో పాటుగా, ఎలక్ట్రానిక్ మీడియా సర్టిఫి కేషన్ మానిటరింగ్ సిస్టం పనిచేస్తోందన్నారు. సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారం చేస్తున్న ప్రతి అభ్యర్థి యొక్క అడ్వర్టైజ్మెంట్, పెయిడ్ ఆర్టికల్స్ వార్తలను గమనించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నియామాలు కచ్చితంగా పాటించాలన్నారు ఎన్నికలు పారదర్శకంగా

మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా

నిర్వహిం చేందుకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామ న్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ఘట్టాలు ముగిసా యన్నారు ఉపసంహరణ, ఈనెల 29 తో ముగుస్తుందన్నారు. మే 13న నిర్వహించే పోలింగ్, జూన్ 4న నిర్వహించే కౌంటింగ్‌కు నిర్దిష్ట ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ జూన్ 6 తేదీతో ముగియ నున్నద న్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు, ర్యాలీ ప్రచారానికి సకాలంలోనే అను మతులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రచార ఖర్చును పోటీలో ఉన్న అభ్యర్థుల ఖర్చుల ఖాతాలో జమ అవుతోందన్నారు.

సి-విజిల్ ఫిర్యాదులపై చర్యలు : సిపిఒ

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా పౌరుల నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం ఈ నెల 26న 17 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో ఒక ఫిర్యాదు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించినది కాదని ధృవీకరించామన్నారు. మిగిలిన 16 ఫిర్యాదులను వంద నిమిషాల్లోపు పరిష్కరించామని సిపిఒ వెంకటేశ్వర్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా గత నెల 16 వ తేదీ నుండి ఈనెల 26 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి 525 ఫిర్యాదులు రాగా వాటిలో 100 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించినవి కావని ధ్రువీకరించామన్నారు. మిగిలిన ఫిర్యాదులు 425 ఉండగా వాటిలో 100 నిమిషాల్లోపు 388 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగిలిన 37 ఫిర్యాదులను వంద నిమిషాలు పైబడిన తర్వాత పరిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి ద్వారా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి గత నెల 16వ తేదీ నుండి ఈ నెల 26 వ తేదీ వరకు 34 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వెలగపూడి నుండి అందాయని వీటిలో 33 ఫిర్యాదులను పరిష్క రించామని, ఒక ఫిర్యాదు మాత్రం పెండింగ్లో ఉందని ఆయన తెలిపారు.

ఎన్నికల విధులపై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

మాట్లాడుతున్న నగరం ఎస్ఐ

మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపల్ డివివి.సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమ ంలో నగరం ఎస్ఐ పివిఎస్ ఎస్ఎన్.సురేష్ విద్యార్థులకు ఎన్నికల్లో నిర్వహించే విధులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలోఅయిదేళ్ల కొకసారి వచ్చే ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 18 ఏళ్ల నిండిన విద్యార్థులంతా భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. జాతీయ సేవా పథకానికి చెందిన విద్యార్థులు బాధ్యతగా ఓటర్లను వరుసల్లో పంపే విధానంపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎలాంటి పక్షపాతం చూపకుండా ఓటర్లకు తగు సూచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రిన్సిపల్ మోకా రంగారావు, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్లు వాసంశెట్టి నాగరాజు, పొన్నమండ సుబ్బారావు, బి.సజన, పి.రాధ, వై.రవికుమార్, కె.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి -మామిడికుదురు /అంబాజీపేట

ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలో తొలిసారిగా పి.గన్నవరం నియోజకవర్గం లో ఈ నెల 29 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు సియం వైఎస్.జగన్ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. పి.గన్నవరం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేదిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సియం కుమద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ రోజు ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రభుత్వ ఉద్యోగులకు ఏజిల్లాకు ఆ జిల్లాలో ఇళ్ళ స్థలాలు ఇస్తామని, విద్యార్థులకు సున్నావడ్డీతో విదేశీ విద్య, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైనదిగా ఉందన్నారు. సిఎం వైఎస్.జగన్‌ని మరోసారి సియం ని చేయాలని విప్పరి కోరారు. అంతకు ముందు అంబాజీపేట హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన

అంబాజీపేట లో హెలిప్యాడ్ పరిశీలిస్తున్న విప్పర్తి, నాయకులు

హెలిప్యాడ్ స్థలాన్ని నాయకులతో విప్పర్తి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, గన్నవరపు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు, విత్తనాల ఇంద్రశేఖర్, కుడిపూడి జిజ్జి, దొమ్మేటి సత్యమోహన్, తోలేటి బంగారు నాయుడు,మంతెన రవిరాజు, నేలపూడి స్టాలిన్ బాబు,పేరి శ్రీను,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లి ఎస్ఇబి స్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-దేవరపల్లి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేవరపల్లి ఎస్ఇబి స్టేషన్‌ను శనివారం విజయవాడ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ శంకరయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించ వద్దని అన్నారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద గస్తీ ముమ్మరం చేయాలని అన్నారు. మద్యం, నాటు సారా తరలింపుపై చెక్‌పోస్టుల వద్ద నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలని అ న్నారు. అనంతరం స్టేషన్ నందు కేసులు నమోదు చేసి సీజ్ చేయబడిన మద్యం సీసాలు, వాహనాల యొక్క రికార్డు వివరాలు పరిసిలించారు. ఈ కార్యక్రమం లో సిఐ కెవి.స్వామి, ఎస్ఐ పి. సుధీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయవాడ ఎస్ఇబి డిటీ శంకరయ్య

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకునికొత్తపేట నియోజవర్గం సాధారణ ఎన్నికల అబ్జర్వర్ గా నియమించబడిన కలెక్టర్ ప్రదీప్ కుమార్ మండలంలోని సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఆత్రేయపురం, ర్యాలీ, మెర్లపాలెం, గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ వెంకటరామయ్య, ఎస్ఐ ఎస్.శ్రీనివాస్‌తో కలిసి ఎన్నికల అబ్జర్వర్ గా నియమించబడిన కలెక్టర్ ప్రదీప్ కుమార్ పరిశీలించి తహశీల్దార్‌కు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఆయన దర్శించుకున్నారు. ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ ఆయనకు తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందజేశారు.

ఆత్రేయపురంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

అవార్డులు స్వీకరిస్తున్న పాపారావు

పారిశ్రామికవేత్త పాపారావుకు అవార్డుల అందజేత

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వివి.గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఆలమూరు మండల కేంద్రానికి చెందిన పారిశ్రామికవేత్త, శ్రీమురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావుకు బెస్ట్ ఎంటర్ ఫర్నియర్, బెస్ట్ డైరీ ఫార్మర్ అవార్డులను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాపారావు విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో భాగమైన పశుసంపద వృద్ధికి పశువైద్య అధికారులు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. పాడి రైతులతో మంచి సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని మరిన్ని ఉత్తమ సేవలు అందించాలన్నారు. వైద్య వత్తిలో బాధ్యతగా వ్యవహరిస్తూ మంచిపేరు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు, రామచంద్రపురం వెటర్నరీ ఏడీలు అనిత, రామకృష్ణలతో పాటుగా పలువురు పశు వైద్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

జెఇఇ మెయిన్స్‌లో 'ఎంపిఎస్ 'ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

జెఇఇ మె యిన్స్-24 ఫలితాల్లో మండపేట ఎంపిఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తమ సత్తా చాటారు. మెయిన్స్ ఫలితాల్లో ఎంపిఎస్ విద్యార్థులు ఎస్ హేమ నాగశ్రీ ఆల్ ఇండియా స్థాయి లో 821 ర్యాంకు మరియు జి.మణికంఠ సతీష్ ఆల్ ఇండియా స్థాయి లో 1935 వ ర్యాంకు సాధించారు. ఎంపిఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక శాతం మంది జెఇఇ అడ్వాన్స్‌కు క్వాలిఫై అవ్వడం గర్వించదగ్గ విషయమని సంస్థ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిఎస్ విద్యాసంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, ప్రిన్సిపల్ దేవళ్ళ సాయి గంగాధర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మండపేట

అర్తమూరుకు చెందిన ఆటో డ్రయివర్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుటుంబానికి ఆ గ్రామ వైసిపి నాయ కులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. అర్తమూరుకు చెందిన వైసిపి అభిమాని వాసంశెట్టి వెంకట రమణ (ఆటో కొండ) కుటుంబానికి గ్రామ వైసిపి నాయకులు రూ.30వేల సాయాన్ని అందజేశారు. అన్ని విధాలా అండగా ఉంటామని సర్పంచ్ జి.అన్నపూర్ణ విజయభాస్కర్ రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కర్రీ వీరెడ్డి, చిర్ల జయరామ్ రెడ్డి, గొలుగూరి సందీప్ రెడ్డి, తేతలి భూపతి రెడ్డి, చిర్ల శ్రీరామ్ రెడ్డి, గొలుగూరి శ్రీనివాస్ రెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

సాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

తూర్పులో గరం.. గరం..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

'తూర్పు'లో వాతావరణం గరం.. గరంగా మారిది. ఓ పక్క రాజకీయ వేడి మరో పక్క వేసవి ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ఉమ్మడి జిల్లాలో రాజకీయం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఎండలతో పోటీ పడుతోంది. నామినేషన్ల ప్రక్రియ ఇప్పటికే ముగిసింది. ఇక ఉపసంహరణలు పర్వం మిగిలింది. రేపు సాయంత్రానికి బరిలో నిలిచే అభ్యర్థుల జాబితా రానుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార, విపక్ష పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ అదృష్టాన్ని పరీక్షించు కునేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్ పత్రాల్లో ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు పాటించకపోవతంతో పదుల సంఖ్యలో నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే ప్రధాన అభ్యర్థులకు సంబంధించిన నామినేషన్లు తిరస్కరణలో లేకపోవడంతో దాదాపుగా పోటీ షురూ అయ్యింది. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలోనే అభ్యర్థులు తమ బలాన్ని ప్రదర్శించేందుకు పోటీ పడ్డారు. వైసిపి, టిడిపి కూటమి అభ్యర్థులు వేలాదిగా ప్రజలను సమీకరించి నామినేషన్ వేసేందుకు తరలి వెళ్లారు. ప్రతి నియోజక వర్గంలోనూ ఇరు పార్టీల అభ్యర్థుల పేర్లను పోలిన పేర్లతో పలువురు నామినేషన్లు దాఖలు చేయటంతో విమర్శలు, ప్రతివిమర్శలకు దారితీస్తోంది. పిఠాపురం నియోజక వర్గంలో జనసేనాని పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న విషయం విధితమే. ఇదే నియోజక వర్గంలో ఇంటిపేరు మార్చుతో మరో ఇద్దరు పవన్‌కళ్యాణ్‌లు పోటీపడుతున్నారు. అధికార పార్టీ నేతలకు ఇటువంటి పోటీ తప్పలేదు. ఓటర్లకు స్పష్టత ఇవ్వకపోతే నష్టపోయే అవకాశాలు లేకపోలేదు. అభ్యర్థులు ఏ మేరకు జాగ్రత్త పడతారో వేచి చూడాలి.

ఊపందుకున్న ప్రచార జోరు

అధికార విపక్ష పార్టీల ప్రచార జోరు ఊపందుకుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్రంగా టిడిపి కూటమి, వైసిపి అధినేతలు పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే గత వారాంతంలో వైసిపి అధినేత జగన్ రోడ్‌షో అనంతరం కాకినాడ రూరల్‌లో బహిరంగ సభ నిర్వహించిన విషయం విధితమే. జగ్గంపేటలో టిడిపి అధినేత చంద్రబాబు, రాజానగరంలో జనసేనాని పవన్ కళ్యాణ్ బహిరంగ సభలు నిర్వహించారు. మూడు పార్టీల అధినేతలు ఆత్మస్తుతి పరనిందలకే పరిమితమయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం గడిచిన పదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదు. ప్రత్యేక హోదా, విభజన హామీలను సాధించుకోవటంలో గతంలో టిడిపి, ప్రస్తుత వైసిపి పూర్తిగా విఫలమయ్యాయనే అభిప్రాయం ప్రజల్లో సుస్పష్టం. అయితే తాజా ఎన్నికల్లో టిడిపి నేరుగా పొత్తు పెట్టుకోగా వైసిపి తెర వెనుక రాజీ పడి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని వైసిపి, టిడిపి, జనసేనలు విమర్శించిన దాఖలాలు లేవు. అయితే ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సి ఉంది.

కాంగ్రెస్‌లో నూతనోత్సాహం

రాష్ట్ర విభజన అనంతరం పూర్తిగా చతికిల బడిన కాంగ్రెస్ పార్టీలో తిరిగి నూతనోత్సాహం నెలకొంది. 2014, 2019లో పోటీ చేసేందుకు అభ్యర్థులు సైతం కరువయ్యారు. కేంద్రంలో బిజెపికి ప్రత్యామ్నాయంగా ఇండియా ఫోరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల మద్దతు తోడైంది. దీంతో ప్రజాదరణ క్రమంగా పెరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా కొన్ని నియోజక వర్గాల్లో ద్విముఖ పోటీ నుంచి త్రిముఖ పోటీకి రాజకీయ ముఖచిత్రం మారుతోంది. తాజా ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీకి సిద్ధమైంది. గిడుగు రుద్రరాజు, ఎంఎం.పల్లంరాజు, జంగా గౌతమ్ వంటి సీనియర్లు ఉమ్మడి జిల్లాలో కూటమి, వైసిపిలకు గట్టి పోటీ ఇచ్చేవారిగా ఉన్నారు. సిపిఎం, సిపిఐ, ఆప్‌తో పాటుఇతర పార్టీల మద్దతు నేపథ్యంలో కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ నెల 29న ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశ రాజకీయాల్లో బిజెపికి ప్రత్యామ్నాయంగా నిలబడిన ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించి దేశ సమైక్యతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని పలువురు ప్రజాస్వామ్యవాదులు ఇప్పటికే గొంతెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికార వైసిపికి, కూటమికి పోటీ ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

పోరాడి విజయం సాధించిన పేపరు మిల్లు కార్మికులు

ఎపి పేపరు మిల్లు కార్మికులు పోరాడి విజయం సాధించారు. ఈ నెల2వ తేదీ నుంచి 11 కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెబాట పట్టిన విషయం విధితమే. వేతన ఒప్పందంతో పాటు పలు డిమాండ్లను యాజమాన్యం ముందు పెట్టగా యాజమాన్య ప్రతినిధులు పెడచెవిన పెట్టారు. అంతే కాకుండా మిల్లు లాకౌట్‌ను సైతం ప్రకటించడంతో సర్వత్రా విమర్శలు వచ్చాయి. దీంతో స్వయంగా కలెక్టర్ కల్పించుకున్నారు. యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. లాకౌట్ ప్రకటించిన 24 గంటలలోనే సానుకూల నిర్ణయం వెలువడింది. పేపరు మిల్లు యాజమాన్యం లాకౌట్‌ను రద్దు చేస్తూ యథావిధిగా కార్యకలాపాలు కొనసాగించడంతో పాటు వేతన ఒప్పందం చేసేందుకు ముందుకు వచ్చింది. దీంతో కార్మికులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశారు.

పాలిసెట్‌కు 1,563 మంది హాజరు

ప్రజాశక్తి - రాజానగరం

గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జిజియు) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (ఏపీ పాలీసెట్)కు 1,563 మంది విద్యార్థులు హాజరయ్యారని గైట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.జి.రామానుజమ్ తెలిపారు గైట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 947 మందికి 854 మంది పరీక్షకు హాజరయ్యారని ఆయన చెప్పారు. వీరిలో 531 మంది బాలురు కాగా 323 మంది బాలికలు హాజరయ్యారన్నారు. ఆర్‌కె బ్లాక్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 800 మంది విద్యార్థులకు 709 మంది హాజరయ్యారని చెప్పారు. వీరిలో 448 మంది బాలురు కాగా 261 మంది బాలికలు ఉన్నారని పరీక్ష కేంద్ర సూపరింటెండెంట్ టి.రామారావు చెప్పారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కళాశాల మెయిన్ గేటు నుంచి పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు వీలుగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం బస్సు సౌకర్యం కల్పించిందని తెలిపారు. ఎండ తీవ్రత నేపథ్యంలో విద్యార్థులకు వారి వెంట వచ్చిన తల్లిదండ్రులకు చల్లని మజ్జిగ, మంచినీరు అందించామన్నారు.

27 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ మండలంలో వాలంటీర్ల రాజీనామా లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని అన్నదేవరపేటకు చెందిన 27 మంది వాలంటీర్లు శనివారం తమ విధులకు రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ రమణకు అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ టిడిపి జనసేన నాయకుల అవమానాలు భరించలేక తాము పదవులకు రాజీనామా చేశామని తెలిపారు.

ఆర్ట్స్ కళాశాలలో అరకు కాఫీ హౌస్

అరకు బేవరేజెస్ లిమిటెడ్‌తో ఒప్పందం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో అరక కాఫీ హౌస్‌ను ఏర్పాటు చేశారు. ఎర్న్ వైల్ లెర్నింగ్ కార్యక్రమంలో భాగంగా గుంటూరులోని అరకు బేవరేజెస్ లిమిటెడ్‌తో కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అరకు కాఫీ ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయలోని గిరిజన మహిళలు రూపొందించిన సున్నితమైన రుచికి ప్రసిద్ధి చెందింది ఫ్రాన్స్‌లోని పేరిస్ జరిగిన ప్రిక్స్ ఎపిక్యూర్స్ అవార్డులో ప్రతిష్టాత్మకమైన గోల్డ్ మెడల్, ఐక్యరాజ్యసమితి నాయకుల నుంచి ప్రశంసలతో సహా అంతర్జాతీయ ప్రశంసలను పొందింది.

కళాశాలలో అరకు కాఫీ కేఫ్‌ను కళాశాలలోని విద్యార్థులే నిర్వహిస్తారు. 50 శాతం లాభాలను నిర్వహించే విద్యార్థులకు చెల్లిస్తారు. మిగిలిన లాభాలను పేద విద్యార్థుల సంక్షేమ నిధిలో జమ చేస్తారు. విద్యార్థులు నిర్వహించే ఈ అరకు కాఫీ హౌస్‌ను ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ప్రారంభించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి ఉత్పత్తులను ప్రోత్సహించడానికి మద్దతు ఇస్తామన్నారు. వారానికి మూడు షిఫ్టుల్లో అరకు కాఫీ షాపును విద్యార్థులు నిర్వహిస్తారన్నారు. వారంలో ఆరుగురు విద్యార్థులకు కాఫీ హౌస్‌ను నిర్వహించే బాధ్యతను అప్పగించామన్నారు. ఈ కాఫీ హబ్‌ను నిర్వహించడంలో సెంటర్ ఫర్ ఇంక్యుబేషన్ అండ్ ఇన్నోవేషన్ కమిటీ సమన్వయకర్త బేబినిర్మల, క్యాంటీన్ కమిటీ సమన్వయకర్త కె.వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు టి.శ్రీనివాసరావు ఎన్.శ్రీనివాసు, ఎ.శ్రీనివాసరావు, జి.రవితేజ, పిఎస్.శాస్త్రి సేవలు అందిస్తున్నారని తెలిపారు.

జోరందుకున్న ప్రచారాలు

పిఠాపురానికి 5న చిరంజీవి రాక?

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి, పిఠాపురం

పిఠాపురం నియోజకవర్గంలో ప్రచారాలు ఊపందుకున్నాయి. ఇప్పటికే నామినేషన్ల పరిశీలన ముగిసింది. 29న బరిలో నిలిచే అభ్యర్థుల జాబితా రానుంది. నియోజకవర్గంలో ప్రస్తుతం 22 మంది అభ్యర్థులు ఉన్నారు. ఉపసంహరణలు ముగిసేసరికి ఎంతమంది అభ్యర్థులు ఉంటారు అనేది తేలాల్సి ఉంది. ప్రధాన పార్టీలైన జనసేన నుంచి పవన్ కళ్యాణ్, వైసిపి నుంచి వంగా గీత, కాంగ్రెస్ నుంచి మాదేపల్లి సత్యానందరావు పోటీలో ఉన్నారు. జనసేన ప్రచారం కోసం ఇప్పటికే జబర్దస్త్, గబ్బర్ సింగ్ టీమ్‌లు, డ్యాన్స్ మాస్టర్ జానీ, థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ ఇప్పటికే నియోజకవర్గాన్ని ఒకసారి చుట్టేశారు. హీరో వరుణ్ తేజ్ గొల్లప్రోలు మండలంలో శనివారం ప్రచారం చేశారు. మెగాస్టార్ చిరంజీవి సైతం ఈ వచ్చేనెల 5న ప్రచారానికి రానున్నట్లు సమాచారం. అలాగే అల్లు అర్జున్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్, తదితర నటులు పిఠాపురంలో సుడిగాలి పర్యటన చేసే అవకాశాలూ లేకపోలేదు. వైసిపి నుంచి కాకినాడ ఎంపీ వంగా గీత పిఠాపురం ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. గతంలో ఆమె పిఆర్‌పి నుంచి పోటీ చేసి పిఠాపురం ఎంఎల్‌ఎగా గెలిచారు. ఆమె గెలుపు కోసం అప్పట్లో చిరంజీవి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ఆమె ప్రత్యర్థిగా ఉండగా పవన్‌కళ్యాణ్‌ను గెలుపు కోసం ఆయన ప్రచారం చేయనున్నారు. మరోపక్క ఇండియా వేదిక నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాదేపల్లి సత్యానందరావు పోటీలో ఉన్నారు. ఆయనకు మద్దతుగా వామపక్షాలు ప్రచారం నిర్వహిస్తున్నాయి. పదేళ్ల కాలంలో బిజెపి, టిడిపి, వైసిపిలు రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని, బిజెపితో అంటకాగుతున్న జనసేన పార్టీ వైఖరిని ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో పాల్గొంటున్నారు.

గొల్లప్రోలులో వరుణ్ తేజ్ ప్రచారం

సినీ హీరో వరుణ్‌తేజ్ శనివారం గొల్లప్రోలు మండలంలో పవన్‌కళ్యాణ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తొలుత జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుతో కలిసి వరుణ్ తేజ్ పాదగయను, గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో అపర్ణదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొల్లప్రోలు మీదుగా రోడ్డు షో, బైక్ ర్యాలీ నిర్వహించారు. కూటమి పార్టీల నేతలతో పాటు స్థానిక ప్రజలు మహిళలు వరుణ్ తేజ్‌కు స్వాగతం పలికారు. పలువురు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ మాట్లాడుతూ పిఠాపురం ప్రజలు మొత్తం మెగా కుటుంబ సభ్యులేనన్నారు. ఒక్కసారి పవన్‌ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుల కృష్ణంరాజు, గిరీష్ వర్మ పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ప్రచారం చేస్తున్న వరుణ్‌తేజ్

ఓటుతో తోటకు బుద్ధి చెప్పాలి

దళితులకు ముప్పాళ్ల సుబ్బారావు

ప్రజాశక్తి- మండపేట

అహంకారంతో దళితులను చిత్రవధ చేసి ఘోరంగా అవమానించిన తోట త్రిమూర్తులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని, అతని రాజకీయ జీవితానికి శిరోముండనం చేయాలని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏపి బార్ కౌన్సిల్ సభ్యులు, సమాచార హక్కు చట్ట రక్షణ వేదిక వ్యవస్థాపకులు ముప్పాళ్ళ సుబ్బారావు పిలుపునిచ్చారు. దళితులపై జరుగుతున్న దమనకాండలను నిరసిస్తూ మండపేట శుభమస్తు కళ్యాణ మండపంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దూలి జయరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించిన మేధావుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పలువురు నేతలు మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ కు జరిగిన అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేశారు. దళిత యువకుని హత్యచేసిన ఎంఎల్‌సి అనంతబాబుకు మధ్యస్థ బెయిల్ ఇప్పించేందుకు వైసిపి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు దళితులకు శిరో ముండనం చేసి జాతిని అవమానించారన్నారు. దళితులకు మేనమామగా వుంటానని చెప్పిన జగన్ దళితులను చంపి, అవమానించిన వారికే సీట్లు కట్టబెట్టి ఆయన సైతం దళిత ద్రోహిగా మిగిలాడన్నారు. ముఖ్యంగా మండపేట నియోజకవర్గ ప్రజలు ఇచ్చే తీర్పు కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ తీర్పు దళిత జాతిపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. మండపేటలో తోట గెలిస్తే దళితులపై దాడులు పెరిగిపోతాయన్నారు. నేరస్తుడని కోర్టులో నిర్ధారణ అయిన తోట త్రిమూర్తులను ఘోరంగా ఓడించాలన్నారు. కోర్టు శిక్ష విధించిన తరువాత కూడా తోట వెనుక నిలిస్తే వారంతా అంబేద్కర్ ను వ్యతిరేకించిన వారుగా, జాతి ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. ఈ సమావేశంలో అత్యధిక సంఖ్యలో దళిత నాయకులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల సుబ్బారావు